క్లుప్తంగా

అన్నదాతకు బ్యాంకులు చేయూత

మందస: అన్నదాత సంక్షేమానికి ప్రభుత్వాలు, బ్యాంకర్లు చేయూత అందిస్తున్నాయని మందస ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ క్రిష్ణచంద్ర పాత్రో, మహేంద్రరైతు సంఘం అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా శనివారం మందసలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. రైతులకు పంట రుణాలతో పాటు ఆధునీకరణలో భాగంగా వ్యవసాయ యంత్రాలు కొనుగోలు చేయడానికి రుణాలు మంజూరు చేయడంలో ఎస్‌బీఐ ముందు ఉంటుందన్నారు. అన్నదాతకు నిర్దేశిత లక్ష్యాలను నెరవేర్చుతున్నామన్నారు. అనంతరం పలువురు రైతులను సన్మానించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఎల్.రామమనోహర్, అసిస్టెంట్ మేనేజర్ మెండ రాము, రైతు నాయకులు కొర్ల హేమారావు చౌదరి, జగన్నాథబెహరా పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కంచిలి: గ్రామాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. డి.జి.పురం పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ హృషికేష్ పాత్రో అధ్యక్షతన ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి శ్మశానవాటిక వరకు 80 మీటర్ల పొడవు గల రోడ్డు మార్గంలో రూ. మూడు లక్షల అంచానా వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ చేతుల మీదుగా శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, నేతలు బర్రి బాబూరావు, వెంకట్రావు, లవకుశ, మోహనరావు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభం


ధాన్యం కొనుగోలును ప్రారంభిస్తున్న నాయకులు

కంచిలి: గోకర్ణపురం సచివాలయం పరిధిలో రెండు పంచాయతీల రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియను రైతు భరోసా కేంద్రంలో స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిల చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. సర్పంచ్‌లు యారడి ఆనందరావు, గుడ్డిపద్ర వేణు, ఎంపీటీసీ సభ్యుడు దుర్గాసి మాధవరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు జి.రామదాసు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్ ఉన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'కు ఏర్పాట్లు

ఇచ్ఛాపురం రూరల్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో కె.రామారావు, ఎంఈవో కె.అప్పారావులు అన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు, వ్యాయమ ఉపాధ్యాయులతో శనివారం నిర్వహించిన మారథాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 16 గ్రామ సచివాలయాల పరిధిలో ఈదుపురం, మండపల్లి, కొళిగాం ఉన్నత పాఠశాలల క్రీడా ప్రాంగణంలో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించనున్నామని చెప్పారు.

భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అంబటి లింగరాజు దంపతులచే వేదపండితులు శ్రీనివాసశర్మ కల్యాణం జరిపించారు.

అంతర్‌రాష్ట్ర ఈత పోటీలకు గోవింద్ బెహరా

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం గ్రామానికి చెందిన గోవింద్ బెహరా అంతర్ రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపికైనట్లు జిల్లా కోచ్‌లు షేక్ సుభాన్, బత్తుల రామారావులు తెలిపారు. గత నెలలో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం పొందిన గోవింద్ బెహరా వచ్చే నెల మూడు నుంచి తొమ్మిదో వరకు ఢిల్లీలో జరగబోయే అంతర్ రాష్ట్ర పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ సందర్భంగా గోవింద్ బెహరాను శనివారం జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ సత్కరించి, రవాణా చార్జీలను అందజేశారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

సోంపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎంపీపీ నిమ్మన దాస్ అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జింకిభద్ర గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ సేవలను పరిశీలించారు. డాక్టర్ సౌజన్య, వైద్య, 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మజ్ఞాన తరగతులు ప్రారంభం

మందస: ప్రతీ ఒక్కరూ భగవత్త్వం తెలుసుకోవాలని.. దీంతోనే మానవ జీవితానికి పరిపూర్ణత సిద్ధిస్తుందని భగవాన్ శ్రీనివాసయోగి స్వామిజీ (వరంగల్) అన్నారు. మందస పట్టణంలోని జగన్నాథస్వామి ఆలయంలో శనివారం బ్రహ్మజ్ఞాన తరగతులు ప్రారంభమయ్యాయి.

ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం

ధనుర్మాస పుణ్యకాలంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ఆలయాలకు శనివారం పోటెత్తారు. ఉత్తరద్వారం ద్వారా వెళ్లి పూజలు చేసేందుకు ఆసక్తి చూపారు. మహిళలు వేకువజాము నుంచే ఆలయాల వద్ద బారులు తీరారు. దీంతో పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. భక్తులకు ఇబ్బంది ల్లేకుండా ఆలయ కమిటీలు, అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. భక్తులకు ఉచితంగా ప్రసాదాలు, మంచినీటిని సరఫరా చేశారు. మందసలోని శ్రీవాసుదేవ స్వామి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు.


టెక్కలి లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


నందిగాం: పెంటూరులో వేంకటేశ్వరస్వామిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ శ్రీరామమూర్తి


వజ్రపుకొత్తూరు పోలమ్మ ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు


వజ్రపుకొత్తూరు రూరల్: బెండి వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక అలంకరలో స్వామివారు


కంచిలి: పెద్దకొజ్జిరియా నరసింహ స్వామి ఆలయంలో పూజల్లో భక్తులు


కవిటి: పూజలందుకున్న రఘునాథస్వామి


మందస: వాసుదేవుని సన్నిధిలో క్యూలైన్లలో భక్తులు


ఇచ్ఛాపురం: జగన్నాథస్వామి ఆలయంలో ఏకాదశి పూజలు


వజ్రపుకొత్తూరు: పాతటెక్కలి వేంకటేశ్వర స్వామి ఆలయం భక్తులు


ఇచ్ఛాపురం రూరల్: బొడ్డఖాళిలో పూజలందుకున్న వేంకటేశ్వరస్వామి

పారదర్శకంగా పథకాల వర్తింపు

● టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా.. ఎంతో పారదర్శకంగా సంక్షేమ పథకాలు వర్తింపజేశాం కాబట్టే ఈ రోజు ధైర్యంగా ప్రజల ముంగిటకు వెళ్తున్నామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి ఆదిఆంధ్రావీధిలో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా ప్రతీ కుటుంబానికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేయడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. ఈ వార్డు సభ్యుడు తోట లోకేశ్వరరావు, ఎ.రవికుమార్, డి.గోపి, జానకి, దాలయ్య, రాజారావు, కూర్మారావు, మహేష్, వెంకట్రావు, జి.అప్పలరెడ్డి, డి.రంగబాబు, ఎ.రాహుల్ పాల్గొన్నారు.


బ్రోచర్లను అందజేస్తున్న దువ్వాడ వాణి

ఆడుదాం ఆంధ్రాతో క్రీడాకారులకు గుర్తింపు


ఇచ్ఛాపురం: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


కాశీబుగ్గ: జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీవో భరత్ నాయక్, చైర్మన్ గిరిబాబు

ఇచ్ఛాపురం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణను రూపొందించామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణ నుంచి శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటివరకు 300 మంది క్రీడాకారులు ఆన్‌లైన్‌లో తమపేర్లను నమోదు చేసుకున్నారన్నారు. క్రీడా పోటీలు ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతీదివ్య, క్రిస్టియన్ మైనారిటీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, కౌన్సిలర్ బచ్చు జగన్, కోఆప్షన్ సుల్తానాబేగం, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావుపట్నాయక్, జేసీఎస్ కన్వీనర్ సాలిన ఢిల్లి, వైఎస్సార్‌సీపీ నాయకులు పిలక సంతు, నీలాపు ఢిల్లి, పరపటి కోటి ఉన్నారు.

కాశీబుగ్గలో..

కాశీబుగ్గ: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అవగాహన ర్యాలీని పలాస ప్రభుత్వ హైస్కూల్ వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలాస ఆర్డీఓ భరత్ నాయక్, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు పాల్గొని మాట్లాడారు. 26న ప్రారంభం కానున్న పోటీలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేంద్రకుమార్, ఎంపీడీవో రమేష్‌నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు పట్ట తవిటయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు, రుణ మాఫీ పత్రాల అందజేత


ఆరోగ్యశ్రీ కార్డులతో లబ్ధిదారులు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డులో ఐదో గ్రూప్‌నకు మంజూరైన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రుణమాఫీ పత్రాలు, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంబటి మాధురిఆనంద్, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్‌లు మాట్లాడుతూ.. మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు.

విద్యార్థులకు దుస్తులు వితరణ

టెక్కలి: తలగాం ఎట్ నౌపడ ఆర్‌ఎస్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం శీతాకాలం దుస్తులు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు ఆర్.రమేష్‌కుమార్, ఎన్.కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు ధర్మారావు, ఉపాధ్యాయులు బి.విద్యావతి, బి.లత, బి.శ్రీనివాసరావు ఉన్నారు.

పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

సోంపేట: పోలియోరహిత సమాజాన్ని స్థాపిద్దామని సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు అన్నారు. సోంపేట పట్టణంలో రోటరీ ఆధ్వర్యంలో పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రజల్లో అవగాహన కల్పించడానికి అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు.

ఓటరు జాబితాపై సమీక్ష

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల తహసీల్దార్‌లు, రెవెన్యూసిబ్బంది, బీఎల్‌వోలతో టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమార్ శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితాపై సమీక్షించారు. ఓటరు జాబితాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి తుదిజాబితాలు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, డీటీ ఆర్.మధు, ఆర్ఐ శివరామకృష్ణ ఉన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

వజ్రపుకొత్తూరు:

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కొత్తపేట, మంచినీళ్లపేట గ్రామాల్లో అధికారులతో కలిసి శనివారం పర్యటించారు. 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయుష్మాన్‌భవ హెల్త్ కార్డులను అర్హులకు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ అంబటి శ్రీను, బీజేపీ మండల అధ్యక్షుడు గుంటు ధనరాజు, మండల పరిషత్ ఏవో మంగరాణి, వెలుగు ఏపీఎం జాంభవతి పాల్గొన్నారు.


హెల్త్ కార్డులను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏఎంసీ కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

కోటబొమ్మాళి:

కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శనివారం బాధ్యతలు స్వీకరించింది. ఏఎంసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్‌గా సుగ్గు పుణ్యావతి, వైస్ చైర్మన్‌గా బొడ్డు వెంకటరమణ, డైరెక్టర్లుగా మోడి భాస్కర రెడ్డి, కోల్ల లక్ష్మి, కురమాన నాగరత్నం, సూరాడ సుహాషిని, కొల్లి మణెమ్మ, కణితి గిరిబాబు, మెట్ట శాంతారావు, ఎం.కుమారి బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన వారిని పలువురు ప్రజాప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి, దుబ్బ వెంకటరమణారావు, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కాల్ల సంజీవరావు, నాయకులు సుగ్గ రామిరెడ్డి, ఎన్ని మన్మథరావు పాల్గొన్నారు.


బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గం

విద్యతోనే అభివృద్ధి


విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న నాయకులు

కంచిలి: విద్యతోనే అన్నింటా అభివృద్ధి సాధించవచ్చని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మఠం సరియాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం భాస్కర్ రౌళో అధ్యక్షతన ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను ఎనిమిదో తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షితో కలిసి శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, పీఏసీఎస్ చైర్మన్ జి.రామదాసు ఉన్నారు.


మందస: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

కొత్తపల్లిలో..

మందస: కొత్తపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వీటిని సక్రమంగా వినియోగించుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు, కొత్తపల్లి సర్పంచ్ సేనాపతి దివ్య, పాఠశాల హెచ్‌ఎం సవర గణేశ్వరరావు అన్నారు. ఉపసర్పంచ్ దివాకర్‌పాణిగ్రాహి, పీఎంసీ చైర్మన్ టి.జ్యోతి, ఉపాధ్యాయులు గవ్వ భీమారావు, ఎస్.కిరణ్‌కుమార్, పి.రాంబాబు, ఎం.చిత్రసేను, ఎం.దామోదరం, జి.గోపాలకృష్ణ ఉన్నారు.

రైతే రాజు



కవిటి: ప్లకార్డులతో విద్యార్థులు

కవిటి: రైతే రాజు అని వక్తలు అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని ఎర్రగోవిందపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బెజ్జి పల్లి దేవదాస్ పర్యవేక్షణలో విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శిస్తు జైకిసాన్ నినాదాలు చేశారు. అన్నదాత వేషధారణలో ఆట్టుకున్నారు.


సోంపేట:రైతులను సన్మానిస్తున్న రోటరీ ప్రతినిధులు

సోంపేటలో..

సోంపేట: ప్రపంచాన్ని బతికించేది రైతులేనని.. వారికి తగిన గౌరవం ఇవ్వాలని సోంపేట రోటరీ ప్రతినిధులు పేర్కొన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా సోంపేట పరిధిలోని పలువురు రైతుల పొలాల వద్దకు రోటరీ ప్రతినిధులు వెళ్లి రైతులను సత్కరించారు. రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏసు శాంతిమార్గం ఆచరణీయం

నందిగాం:

ఏసు క్రీస్తు సూచించిన శాంతిమార్గం ఆచరణీయమని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. గొల్లూరు పంచాయతీ సొంతినూరులో నూతనంగా ఏర్పాటు చేసిన చర్చిని ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానవాళికి శాంతిమార్గం చూపిన ఏసు క్రీస్తు బోధనలు అందరూ పాటించాలన్నారు.

విద్యుత్ వెలుగుల్లో చర్చిలు

టెక్కలి: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పట్టణంలో పలు చర్చిలు విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపుతున్నాయి. క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా చర్చిలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ముందుగానే క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సోంపేట: సోంపేట పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. క్రైస్తవులు చేసుకునే ముఖ్యపండుగల్లో క్రిస్మస్ ఒకటన్నారు. క్రీస్తు గొప్పతనం, ఆయన బోధనలు వివరించారు. ప్రిన్సిపాల్ కె.సింహాచలం, డీన్ నాగరాజు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సూదికొండలో క్రిస్మస్ వేడుకలు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డులో శనివారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిషప్ డి.ఎస్.వి.ఎస్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, పార్టీ అధికార ప్రతినిధి శిష్టు గోపి, రాజు పాస్టర్ పాల్గొన్నారు.


నందిగాం: మాట్లాడుతున్న దువ్వాడ వాణి


టెక్కలి: విద్యుత్ వెలుగుల్లో లివింగ్ స్టోన్ చర్చి


కాశీబుగ్గ: క్యాండిల్ వెలుగుల్లో చిన్నారులు


సోంపేట: క్రిస్మస్ వేడుకల్లో విద్యార్థులు

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుల నియామకం

టెక్కలి: టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులను నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. టెక్కలి మండలం అధ్యక్షునిగా ఆర్.మోహన్‌రావు (మురళి), కోటబొమ్మాళి అధ్యక్షుడుగా తర్రా కామినాయుడు, సంతబొమ్మాళి అధ్యక్షుడుగా పరపటి శ్రీనివాసరెడ్డి, నందిగాం అధ్యక్షుడుగా రోణంకి ఢిల్లేశ్వరరావును నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

పలాస నియోజకవర్గానికి..

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గానికి కూడా యువజన విభాగం అధ్యక్షుల నియామకం జరిగింది. మందస మండల అధ్యక్షుడుగా మడియా రామకృష్ణ, పలాస రూరల్ మండలానికి మామిడి నరసిహంమూర్తి, పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీకి పోతనపల్లి హరిప్రసాద్, వజ్రపుకొత్తూరుకు మద్దిల హరినారాయణ నియమితులయ్యారు.